





తణుకులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆరిమిల్లి తదితరుల నివాళి, భీమవరంలో టీడీపీ నాయకుల నివాళి, పెనుగొండలో నివాళులు, భీమవరంలో ఆర్టీసీ మేనేజర్ గిరిధర్‌కుమార్, తదితరుల నివాళులు

పేదల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- వాడవాడలా జయంతి వేడుకలు
- చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళులు

జిల్లా వ్యాప్తంగా దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తణుకు, ఏప్రిల్ 5 :పేదల ఆశాజ్యోతి, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ పార్కువద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. పార్టీ నాయకులు అబ్బదాసరి లాజర్, తమరాపు రమణమ్మ, చుక్కా సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. తణుకు బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో అధ్యక్షుడు సూరంపూడి కామేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో విడివాడ రామచంద్రరావు నివాళులర్పించారు.

- భీమవరం క్రైం/అర్బన్/భీమవరం ఆంధ్రజ్యోతి, ఏప్రిల్ 5 : శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్‌లో జగ్జీవన్‌రామ్ శిలాఫలకం వద్ద జయంతి వేడుకలను ఆర్టీసీ మేనేజర్ గిరిధర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయ అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నందమూరి రాజేష్ మాట్లాడారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి న్యాయవాది ఉండపల్లి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. భీమవరం టీడీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, అంగన్వాడీ డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, నాయకులు ఎద్దు ఏసుపాదం, మామిడిశెట్టి ప్రసాదు, గునుపూడి తిరుపాల్, మాదాసు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో, దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ నేతృత్వంలో గునుపూడిలో వేడుకలు నిర్వహించారు. వీరవాసరం మండలం కొణితివాడ, అండలూరు గ్రామాల్లో విగ్రహాలకు, వీరవాసరం బస్టాండ్ సెంటర్, పోలీస్‌స్టేషన్‌లలో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు నాగరాజు శ్రీనివాసరాజు, గొలగాని సత్యనారాయణ, యరకరాజు సుబ్రహ్మణ్యంరాజు, యరకరాజు హరిబాబు, ఉండ్రాజవరపు చల్లారావు తదితరులు పాల్గొన్నారు. వీరవాసరంలో చికిలే మంగతాయారు, గూడూరి ఓంకార్, నూకల కనకారావు హాజరయ్యారు.
- నరసాపురం టౌన్/మొగల్తూరు, ఏప్రిల్ 5: టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జక్కం శ్రీమన్నారాయణ, పాలూరి బాబ్జి, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవి, సంకు భాస్కర్, మల్లాడి మూర్తి తదితరులు పాల్గొన్నారు. మొగల్తూరు అబ్రహం పేటలో వున్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పంచాయతీ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. కోడెల్లి వెంకట్రావు, ఉల్లంపర్తి బుల్లినర్సు, కుమార్ రాజా, చంటి తదితరులు పాల్గొన్నారు.
- ఆకివీడు/పాలకోడేరు, ఏప్రిల్ 5: ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. డీటీ రాజ్‌కిషోర్, వీఆర్వో దాలయ్య, సిబ్బంది ఉన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పాలకోడేరు గ్రామం గరువు వద్ద ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఆర్ఐ నాగభూషణరావు, ఎస్ఐ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది, గ్రామ పెద్దలు కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- పెనుగొండ, ఏప్రిల్ 4 : ఆచంట మండలం కరుగోరుమిల్లిలో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి, సర్పంచ్ అల్లం పద్మావతి పాల్గొన్నారు. ఆచంట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్‌బాబు ఆధ్వర్యంలో, ఆచంట పంచాయతీ వద్ద సర్పంచ్ కోట సరోజిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, వల్లూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటాల వద్ద నివాళులు అర్పించారు. పెనుగొండ మండలం పెనుగొండలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సర్పంచ్ నక్కా శ్యామలా సోని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నక్కా వేదవ్యాసశాస్త్రి, కటికిరెడ్డి నానాజీ, మండా ప్రసాద్, వేండ్ర రాము, పులుగోరు రవికుమార్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో బొలిశెట్టి శ్రీనివాస్ నివాళులు

- గణపవరం, ఏప్రిల్ 5: స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభివృద్ధికి విశేషకృషి చేశారని టీడీపీ మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం కోముట్లపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాట్ల రంగరాజు, కొప్పిశెట్టి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలు ఆదర్శనీయం : కలెక్టర్, ఎస్పీ

కాళ్ళ, ఏప్రిల్ 5 : పేదల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవిప్రకాశ్ అన్నారు. బుధవారం వేంపాడులో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు సందర్భంగా విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ పేదల ఆర్థిక సమానత్వం కోసం శ్రమించిన మహావ్యక్తి అన్నారు. భీమవరం ఆర్డీవో దాసి రాజు, సాంఘిక సంక్షేమశాఖ అధికారి కె.శోభారాణి, తహసీల్దార్ టీపీ కృష్ణారావు, ఎంపీడీవో జి.స్వాతి, సర్పంచ్ యిర్రింకి పద్మావతి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో..

తాడేపల్లిగూడెం అర్బన్/పెంటపాడు, ఏప్రిల్ 5 : తాడేపల్లిగూడెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలోని ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి పూలమాల వేసి నివాళులర్పించారు. గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, ముప్పిడి రమేష్, గంధం సతీష్, కిలపర్తి వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కడకట్ల ఏరియాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, కేశవభట్ల విజయ్‌కుమార్, బండారు బెనర్జీబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. పాతూరులో మాజీ ఎమ్మెల్యే ఈలి నాని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెంటపాడు మండలం వల్లూరుపల్లిలో ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ ఉండ్రాజవరపు ప్రభాకర్‌రావు, అడ్వొకేట్ చెప్పుల వాసు, మెరిపో సంతోషరావు, మార్లపూడి మహేష్, గెద్దాడ రాజు, ఆకుమర్తి శాంతి, బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ సభ్యులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెంటపాడు కూనాకార పేట వద్ద గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వార్డుసభ్యుడు మారంపూడి ఏసు, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిళ్ళగుంట గ్రామంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళింగ లక్ష్మణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్తిపాడు, అలంపురం తదితర గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ పాటుపడ్డారని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు నివాళులర్పించారు. వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన వర్సిటీలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు ఎస్. సూర్యకుమారి, డి. వెంకటస్వామి, ఎం.చిరంజీవులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో నివాళులర్పించిన వలవల బాబ్జి, తదితరులు

టెన్త్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ ?

ఆకివీడు, ఏప్రిల్ 5 : ఆకివీడు మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై పలు ఆరోపణలు వస్తున్నాయి. ఒక పరీక్ష కేంద్రంలో బాగా రాసిన విద్యార్థి ఆన్సర్ షీట్ తీసుకొని రూమ్‌లో మిగిలిన విద్యార్థులకు ఇన్విజిలేటర్లు ఇస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇతర మండలాల్లో పనిచేస్తున్న ఆకివీడుకు చెందిన ఉపాధ్యాయులను డీవో, సీఎస్‌లుగా వేయడంపైన అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఒకరిద్దరు ఉపాధ్యాయులు.. తమ పిల్లలు పరీక్షలు రాస్తున్న కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. ఈ ఆరోపణలపై ఆకివీడు ఎంఈవో ఎ.రవీంద్ర వివరణ ఇచ్చారు. 'పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. పైన తెలిపిన ఆరోపణలు మా దృష్టికి రాలేదు. విచారణ జరిపి అలాంటి ఘటనలకు తావులేకుండా చూస్తాం. సీఎస్, డీవోలను హెచ్చరిస్తాం. మార్పు రాకపోతే తొలగిస్తాం. పరీక్షలు రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఇన్విజలేటర్స్‌గా పనిచేస్తుంటే వెంటనే తొలగిస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులు ఆధైర్య పడాల్సిన అవసరం లేద'ని తెలిపారు.

గేటు వద్ద మహిళలను ఆపుతున్న దృశ్యం. ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ఆసరా సభలో కుర్చీలు ఖాళీ

- సమావేశం జాప్యం.. ఉక్కపోతతో వెనుతిరిగిన మహిళలు..
- అడ్డుకున్న వైసీపీ నేతలు

ఆకివీడు, ఏప్రిల్ 5: మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఉండి నియోజకవర్గ పరిశీలకుడు రౌతు సూర్యప్రకాష్ అన్నారు. స్థానిక సీఎం హైస్కూల్ ప్రాంగణంలో మహిళలకు మూడో విడత మంజూరైన రూ.16.39 కోట్ల ఆసరా చెక్కులను అందజేశారు. సమావేశం జాప్యం కావడంతో పాటు ఉక్కపోతను తట్టుకోలేక కొంతమంది మహిళలు వెనుతిరిగారు. గేటు వద్ద వైసీపీ నేతలు, డ్వాక్రా మహిళలు అడ్డుకున్నారు. ఈ మేరకు సమావేశంలో మధ్యలోని కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. శ్మశానం వైపు నుంచి మహిళలు వెళ్లిపోతుంటే కార్యకర్తలు దుర్భాషలాడుతూ అసహనం వ్యక్తం చేశారు. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న కొంతమంది విలేకరులపై కూడా దుర్భాషలాడారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, నగర పంచాయతి చైర్మన్ జామి హైమావతి, పుప్పాల పండు, జడ్పీటీసీ యండగండి శ్రీను, ఎంపీపీ కఠారి జయలక్ష్మి,రూరల్ బ్యాంకు చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, తదితరులు ఉన్నారు.

వల్లూరులో ఇల్లు తొలగింపు

ఆచంట, ఏప్రిల్ 5 : వల్లూరులో ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన సుమారు పదిహేనేళ్ల క్రితం గ్రామానికి చెందిన కొండేపూడి ఆశాజ్యోతికి నిర్మించి ఉంటున్న తాటాకు ఇల్లును కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారి సమక్షంలో తొలగించారు. పూలపల్లికి చెందిన సీహెచ్ సత్యనారాయణరాజు ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సీఐ నాగేశ్వరరావు, ఇద్దరు ఎస్ఐలు, 30 మంది పోలీసు సిబ్బంది పంచాయతీ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ సమక్షంలో తొలగించారు.

భారీ అన్నసమారాధన

పెంటపాడు, మార్చి 5: కె.పెంటపాడు గ్రామ దేవత పెంట్లమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాడేపల్లిగూడెం జనసేన ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంధం సతీష్, ఆలయ కమిటీ చైర్మన్ పంతం శేఖర్, కార్యదర్శి నరాలశెట్టి సంతోష్, మల్లెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలు కేటాయించాలి

భీమవరం అర్బన్, ఏప్రిల్ 5: పెరుగుతున్న ధరలకనుగుణంగా జగనన్న గృహ నిర్మాణానికి రూ.5 లక్షల కేటాయించాలని, శిథిలావస్థకు చేరుకుంటున్న టిడ్కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తిత పిలుపులో భాగంగా బుధవారం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, సీపీఐ నాయకులు చెల్లబోయిన రంగారావు, కలిశెట్టి వెంకట్రావు, సనపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

ప.గో.జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం, క్రిస్టియన్ పేట డోర్ నెం.2-32రు కాపురస్తులు **పొట్టి మరియన్ కుమార్ తి/॥ సామ్యేలురాజుకు** చెందిన పాస్ పోర్ట్ నెం.:J0636784 ఒరిజనల్ పాస్ పోర్ట్‌ను ది.23.03.2023న ఒక కవర్‌లో పెట్టుకొని మా ఇంటి నుండి భీమవరం వెళ్ళుతుండగా సంజన అపార్ట్ మెంట్స్ వద్దకు వెళ్ళేసరికి మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. మరల వెళ్ళి వెతికినాను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రాసుకు గాని ఈ సెల్ : 9533388999 గాని తెలియజేయగలరు.

ఎమ్మెల్యే రామరాజు, మాజీ ఎమ్మెల్యే శివను సత్కరిస్తున్న గ్రామపెద్దలు

ఘనంగా పల్లిపాలెంలో అమ్మవార్ల జాతర

కాళ్ళ, ఏప్రిల్ 5 : పల్లిపాలెంలో గ్రామ దేవతలు శ్రీమారెమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. కలవపూడి, మోడీ, ఎస్సీ బోస్కాలనీ, ప్రాతాళ్ళమెరక గ్రామస్థులు, మహిళలు పసుపు, కుంకుమలు సమర్పించారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. బర్రె కనకరాజు, తిరుమలశెట్టి భాస్కరరావు, మాజీ సర్పంచ్ టి.మార్రాజు, టి.బాలాజీ, బస్వాని వడ్డీ కాసులు, తిరుమాని రామకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల వితరణ

తణుకు, ఏప్రిల్ 5: కుట్టుమిషన్లతో మహిళలు ఉపాధి పొందాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బసవ రామకృష్ణ అన్నారు. బుధవారం రోటరీ క్లబ్‌లో మల్లిన రామచంద్రరావు, క్లబ్ సభ్యుల ఆర్థిక సాయంతో సహకారంతో 42 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. క్లబ్ కార్యదర్శి జి.సుధాకర్, చిట్టూరి వెంకటేశ్వరరావు, మేడికొండ వెంకటేశ్వరరావు, గమిని రాంబాబు, డాక్టర్ ఎస్.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసగించిన జగన్

పెంటపాడు, ఏప్రిల్ 5: ఉద్యోగాలు ఇస్తామని, జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి యువతను సీఎం జగన్మోహన్‌రెడ్డి మోసం చేశాడని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అన్నారు. బుధవారం దర్శిపర్రులో పార్టీ మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు అధ్యక్షతన ఇదేంఖర్మ-మన రాష్ట్రానికి నిర్వహించారు. గ్రామంలో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కిలపర్తి వెంకట్రావు, పోతుల అన్నవరం, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పాలూరి వెంకన్న, రుద్రకాశి, దాసి విద్యాసాగర్, వాడపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో గోగులమ్మ జాతర

పెనుగొండ, ఏప్రిల్ 5: వీరవాసరం మండలం వీరవాసరం గ్రామ దేవత గోగులమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. మంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ గవ్వలగడువు గ్రామోత్సవం జరిపారు. పలువురి ఇళ్ల వద్ద అమ్మవారికి పొన్నువేసి వేడుక చేశారు. ఆదివారం వరకు ఐదు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో మహోత్సవం, తీర్థం నిర్వహిస్తారని దేవస్థానం ఈవో తెలిపారు. అనంతరం అన్నసమారాధన జరిపారు.

వెంకన్న సన్నిధిలో లక్ష్మీ హోమం

భీమవరం, ఆంధ్రజ్యోతి, ఏప్రిల్ 5 : చైత్రమాసం ఉత్తర నక్షత్రం పురస్కరించుకుని జువ్వలపాలెం రోడ్డులోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో పద్మావతి అమ్మవారికి లక్ష్మీహోమం నిర్వహించారు. అర్చకుడు వాడపల్లి ఆదినారాయణాచార్యులు ఆధ్వర్యంలో పూజలు అనంతరం హోమం చేశారు. ఈవో ఆర్.గంగాశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపుర సుందరి అమ్మవారికి అభిషేకాలు

భీమవరం, ఆంధ్రజ్యోతి, ఏప్రిల్ 5 : చైత్రపౌర్ణమి సందర్భంగా మెంటే వారి తోటలోని బాలాత్రిపుర సుందరి అమ్మ వారికి బుధవారం రాత్రి అభిషేకాలు, దుర్గాహోమం నిర్వహించారు. లీలాశివ నాగధనరాజు, నాని, గూట్లపాడుకు చెందిన నాగేశ్వరరావు, వెంకరమణ దంపతుల చేతుల మీదుగా అమ్మవారికి నవ వర్ణార్చన, హోమాలను నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని పరిసమాప్తి చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

జోగయ్యను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అన్నదానంలో పాల్గొన్న దృశ్యం

జోగయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పవన్

పాలకొల్లు రూరల్, ఏప్రిల్ 5: మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామజోగయ్య 87వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, రోటరీ సభ్యులు చేగొండి హరిరామజోగయ్యను ఆయన నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు సబ్బేవారిపేటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జోగయ్య కుమారుడు చేగొండి సూర్యప్రకాష్, చేగొండి బాబ్జి, బోనం గణేష్‌నాయుడు, గుండుబోగుల వీరాస్వామి, యాతం రమేష్, మండెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak®

నమోదిత కార్యాలయం : 27, BKC, C-27, G-బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400 051.
ప్రాంతీయ కార్యాలయం: డోర్ నం. 29-4-19, గ్రౌండ్ ఫ్లోర్, కోదండరామి రెడ్డి స్ట్రీట్,
P.B.No. 305, రెహమాన్ పార్క్ ఎదురుగా, గవర్నర్ పేట, విజయవాడ-520002, కృష్ణా జిల్లా.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) ప్రొవిజన్లతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ("ది సెక్యూర్డ్ క్రెడిటార్")కు తనఖా పెట్టిన / చార్జ్ చేసినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్, అధీకృత అధికారిచే **18-11-2021న** లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"ఏది అక్కడ ఉంటే అదే"** మరియు **"ఎటువంటి అవలంబన లేని"** ప్రాతిపదికన **M/s. రెడ్డి & రెడ్డి ఆటోమొబైల్స్** ప్రాతినిధ్యం వహించు **దీని భాగస్వామి శ్రీ గొలుగూరి రామకృష్ణారెడ్డి,** డి.నం. 5-173, బైపాస్ రోడ్, ఉండి రోడ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202 మరియు హామీదారులు : 1) శ్రీమతి గొలుగూరి లక్ష్మి పార్వతి (2) శ్రీ గొలుగూరి నాగ వెంకట సూర్య సత్యనారాయణ రెడ్డి, (3) కేత శ్రీను, (4) గొలుగూరి రామకృష్ణా రెడ్డి, (5) గొలుగూరి రాధ, (6) గొలుగూరి వెంకట రెడ్డి, (7) M/s. రెడ్డి అండ్ రెడ్డి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ గొలుగూరి వెంకట రెడ్డి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి **04-04-2023** నాటికి **రూ.7,27,35,184.23 (రూపాయలు ఏడుకోట్ల ఇరవై ఏడు లక్షల ముప్పై ఐదు వేల ఒక వంద ఎనభై నాలుగు మరియు ఇరవై మూడు పైసలు మాత్రమే)** మరియు **05.04.2023** నుండి వర్తింపుతో తదుపరి వడ్డీలు, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా **10-మే-2023న** విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆస్తుల వివరణకు సంబంధించిన వివరాలు, రిజర్వు ధర (ఇంతకంటే తక్కువకు ఆస్తులు విక్రయించబడవు) మరియు బయానా దిగువ పట్టికలో మరింత స్పష్టంగా తెలుపబడినవి.

లాట్ నం.1

విక్రయానికి ఉంచిన ఆస్తుల వివరణ	**తనఖాదారు పేరు :** శ్రీమతి గొలుగూరి లక్ష్మీ పార్వతి (డాక్యుమెంట్ నం.3055/2018 కలిగిన రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ తేది 08.08.2018 క్రింద కవర్ చేయబడిన ఆస్తి): కృష్ణా జిల్లా, కైకలూరు సబ్ డివిజన్, కలిదిండి రెవెన్యూ మండలం, గురువాయిపాలెం గ్రామ పంచాయతీ కలిదిండి శివారులోని, గురువాయిపాలెం, ఆర్ఎస్ నం.1114/6లోని ఎ.0-58 1/2 సెంట్లు విస్తీర్ణం కలిగిన మరియు ఆర్ఎస్ నం.1114/3లో ఎ.0-44 సెంట్లు విస్తీర్ణం, ఆర్ఎస్ నం.1114/2లోని ఎ.0-32 సెంట్లు విస్తీర్ణం అనగా ఆర్ఎస్ నం.1114/2, 3 మరియు 6లలో గల ఖాళీ స్థలం 6508.8 చ.గజాలు లేదా 5460.70 చ.మీటర్లు విస్తీర్ణం కలిగినదానికి సమానమైన 1-34 1/2 సెంట్లు (0.543 హెక్టార్లు) కలిగిన వ్యవసాయేతర ఖాళీ స్థలం ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : వీరవల్లి నాగ జయ లక్ష్మికి చెందిన భూమి, దక్షిణం: బత్తిన నాగులు సుబ్బా రావు మరియు ఇతరుల భూమి, పశ్చిమం: బత్తిన నాగులు సుబ్బారావు మరియు ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: భీమవరం నుండి విజయవాడ రోడ్, అన్ని ప్రస్తుత భవనాలు మరియు కట్టడాలు దానిపై ఉన్నవి మరియు భవనాలు మరియు నిర్మాణాలతో అదేవిధంగా ప్రస్తుత మరియు భవిష్యత్‌లోని భూమికి జతపరచబోయే లేదా స్థాపించిన శాశ్వత కట్టడాలు లేదా భూమికి జతపరచబడిన ప్లాంట్ మరియు మెషినరీ మరియు ఫర్నిచర్‌లు మరియు అన్ని అమరికలతో కలిగిన అన్ని అనుబంధాలు మరియు సంబంధిత తనఖా తేదీ వరకు ఏ సమయంలోనైనా దానిపై నిర్మించబడినవి/స్థాపించబడిన నిర్మాణాలతో ఆస్తి.
రిజర్వు ధర (రూ.)	**2,63,61,000/-** (రూపాయలు రెండు కోట్ల అరవై మూడు లక్షల అరవై ఒక్క వేయి మాత్రమే)
బయానా రూపాయలలో	**26,36,100/-** (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై ఆరు వేల ఒక వంద మాత్రమే)
స్వాధీనతా తేది	18 నవంబర్ 2021
అమ్మకం ప్రకటన తేది	06 ఏప్రిల్ 2023
వేలం తేది	10 మే, 2023

లాట్ నం.2

లాట్ నం.2 కొరకు ఆస్తి వివరణ

తనఖాదారు పేరు : మెస్సర్స్ రెడ్డి అండ్ రెడ్డి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, శ్రీ గొలుగూరి వెంకట్ రెడ్డి, మేనేజింగ్ పార్ట్‌నర్ ద్వారా ప్రాతినిధ్యం వహించు.

షెడ్యూల్ - ఎ :

(డాక్యుమెంట్ నం.1037/2013 కలిగిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది 02.04.2013 క్రింద కవర్ చేయబడిన ఆస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, డిఆర్‌ఓ భీమవరం మరియు ఎస్ఆర్ఓ సజ్జాపురం యొక్క అధికార పరిధిలో 1023.4 చ.గ.ల విస్తీర్ణంలో తణుకు మున్సిపాలిటీ, సజ్జాపురం ప్రాంతం, వేల్పూరు రోడ్ ప్రక్కన, కుమ్మర్ల వీధి, ఆర్ఎస్ నం.76లో గల పాత డోర్ నం.30-76కు కొత్త కరెస్పాండింగ్, డోర్ నం.30-12-16, ఆర్‌సిసి భవనం తొలగించిన తరువాత, గ్రౌండ్‌పై అందుబాటులో గల ఖాళీ స్థలం. సరిహద్దులు : తూర్పు: వెల్పూరు రోడ్-57'.00", దక్షిణం : కె సుశీల, పి సుబ్బలక్ష్మి మరియు ఎం.సూరమ్మల స్థలాలు - 161'.07", పశ్చిమం : మున్సిపల్ రోడ్ - 56'.06", ఉత్తరం : మున్సిపల్ రోడ్, (కుమ్మర్ల వీధి), 163'.00" ఈ పై సరిహద్దులలో 1023.4 చ.గ.ల స్థలం, తత్సమాన 855.6 చ.మీ.ల విస్తీర్ణం మరియు అన్ని ఇతర సౌకర్య హక్కులు మొదలైనవి.

షెడ్యూల్ - బి :

పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు, సజ్జాపురం, కుమ్మర్లవారి వీధి, వార్డు నం.26, డోర్ నం.30-12-16, ఆర్.ఎస్.నం.76 నద్దగల వాణిజ్య ఆస్తి విస్తీర్ణం : 341 చ.గ.లు

షాప్ నం.	GF చ.అ.	చ. గ.	షాప్ నం.	GF చ.అ.	FF చ.గ.				F-12	193.479	9
G-1	543.66	25	F-1	377.364	20				F-13	226.044	6
G-3	238.25	9	F-2	348.582	10				F-14	194.922	6
G-4	193.479	7	F-3	235.053	9				F-15	761.634	25
G-6	180.687	7	F-4	193.479	6				F-16	182.546	6
G-7	406.146	15	F-5	220.662	6				F-17	213.281	6
G-10	244.062	10	F-6	190.281	9				F-18	184.093	6
G-12	217.854	9	F-7	396.552	12				F-19	218.281	6
G-13	199.836	9	F-8	761.215	30				F-20	169.494	7
G-14	783.25	25	F-9	164.697	7				F-21	164.697	7
G-16	207.48	7	F-10	167.895	7	మొత్తం	3447.144 చ.అ.	133 చ.గ.		5295.25 చ.అ.	208 చ.గ.
G-18	232.44	10	F-11	230.958	8						

మొత్తం ప్లింత్ ఏరియా : GF+FF=3447.144 చ.అ. + 5295.254 చ.అ. = 8742.398 చ.అ.
మొత్తం సైట్ ఏరియా : GF+FF=133 చ.గ. + 208 చ.గ. = 341 చ.గ

ఇప్పటికే ఉన్న అన్ని భవనాలు & నిర్మాణాలు మరియు నిర్మాణాలు & భవనాలు దానితో పాటు సంబంధిత తనఖా తేదీ నుండి / తరువాత ఎప్పుడైనా అక్కడ కట్టబడింది / నిర్మించబడింది మరియు వాటిపై అన్ని జోడింపులు మరియు అన్ని ఫిక్చర్లు మరియు ఫర్నిచర్‌లు మరియు ప్లాంట్లు మరియు భూమికి జోడించబడిన యంత్రాలు లేదా శాశ్వతంగా ఏదైనా భూమికి బిగించబడినది, ప్రస్తుతం మరియు భవిష్యత్తు రెండు.

రిజర్వు ధర (రూ.)	**4,95,70,000/-** (రూపాయలు నాలుగు కోట్ల తొంభై ఐదు లక్షల డెబ్బై వేలు మాత్రమే)
బయానా రూపాయలలో	**49,57,000/-** (రూపాయలు నలభై తొమ్మిది లక్షల యాభై ఏడు వేలు మాత్రమే)
స్వాధీనతా తేది	18 నవంబర్ 2021
అమ్మకం ప్రకటన తేది	06 ఏప్రిల్ 2023
వేలం తేది	10 మే, 2023

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం నియమనిబంధనలు :

1. **ఆస్తి తనిఖీ :** ఆసక్తి కలిగిన పార్టీలు ఆస్తిని 07.04.2023 నుండి 09.05.2023 వరకు ఉ.11.00 గం. నుండి మ.3.00 గం.మధ్యన తనిఖీ చేసుకొనవచ్చును.
2. **బయానా దాఖలుకు ఆఖరి తేదీ మరియు సమయం: 09.05.2023న సా.5.00 గం.వరకు.**
3. KMBL's ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **M/s ఆక్షన్ టైగర్,** దీని కార్యాలయం అహ్మదాబాద్, గుజరాత్-380006, హెల్ప్ లైన్ నంబర్లు శ్రీ ప్రవీణ్ కుమార్ ఫోన్ నంబర్లు 7961200515/9722778828 మరియు హెల్ప్‌లైన్ మెయిల్ ఐడి **sales@AuctionTiger.net,** వెబ్‌పోర్టల్ **www.AuctionTiger.net** ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం అమ్మకం ఉంటుంది.
4. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమిషాలలో బిడ్ వేయబడిన సందర్భంలో 5 (ఐదు) నిమిషాల కొరకు ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో **10.05.2023న ఉ.11.00గం. నుండి మ.12.00 గం. వరకు ఆస్తి లాట్ నం.1 కొరకు** వేలం అమ్మకం ఉంటుంది.
5. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమిషాలలో బిడ్ వేయబడిన సందర్భంలో 5 (ఐదు) నిమిషాల కొరకు ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో **10.05.2023న మ.12.00 గం. నుండి మ.01.00 గం. వరకు ఆస్తి లాట్ నం.2 కొరకు** వేలం అమ్మకం ఉంటుంది.
6. దాఖలు చేయబడే సంబంధిత ఆస్తుల కొరకు బిడ్ ధర అధీకృత అధికారి (AO) ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు పైగా ఉండాలి మరియు బిడ్డరు వారి ఆఫరును INR 1,00,000/- (రూపాయలు లక్ష మాత్రమే) లలో తదుపరి పెంచుకొనవచ్చును. లాట్ నం.1 కొరకు.
7. దాఖలు చేయబడే సంబంధిత ఆస్తుల కొరకు బిడ్ ధర అధీకృత అధికారి (ఎ) ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు పైగా ఉండాలి మరియు బిడ్డరు వారి ఆఫరును INR 2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే) లలో తదుపరి పెంచుకొనవచ్చును. లాట్ నం.2 కొరకు.
8. ఆస్తి AO ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు తక్కువగా విక్రయించబడదు. రిజర్వు ధర కన్నా తక్కువగా కోట్ చేయబడిన బిడ్ తిరస్కరించబడుతుంది మరియు జమ చేయబడిన బయానా జప్తు చేయబడుతుంది.
9. గెలుపొందిన బిడ్డరు కొనుగోలు మొత్తంలో 25 శాతమును (ఇప్పటికే చెల్లించబడిన బయానా కలుపుకుని) ఇ-వేలం అమ్మకం కార్యవ్యవహారాలు ముగింపు అయిన 24 గంటల్లోగా చెల్లించాలి. కొనుగోలు ధరలో మిగిలిన 75 శాతం మొత్తమును బ్యాంక్ ద్వారా అమ్మకం నిర్ధారణ జరిగిన 15 (పదిహేను) రోజుల్లోగా లేదా AO విచక్షణ మేరకు వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకున్న విధంగా సదరు పొడిగించబడిన కాలంలోగా కొనుగోలు దారుడు చెల్లించాలి, లేనిచో కొనుగోలుదారుచే ఇప్పటికే చెల్లించబడిన/డిపాజిట్ చేయబడిన మొత్తాలను బ్యాంక్ స్వాధీనం చేసుకొంటుంది.మరియు తర్వాత అత్యధిక బిడ్డరుకు అమ్మకాన్ని నిర్ధారించు హక్కు AO కలిగి ఉన్నారు.
10. బిడ్డర్లు వారి బిడ్లు దాఖలు చేయుటకు మరియు ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు అమ్మకం సవివరమైన నియమనిబంధల కొరకు మరియు బిడ్ ఫారాల కొరకు సదరు వెబ్‌సైట్ **www.AuctionTiger.net** ను దర్శించవలసిందిగా కోరబడుతున్నారు.
11. సంబంధిత వివరాలకు తగుపరంగా పూర్తి చేయుటతో నిర్దిష్ట నమూనాలో మాత్రమే బిడ్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. ఏదేని ఇతర నమూనాలో/ అసంపూర్తిగా దాఖలు చేయబడిన బిడ్లు తిరస్కరించబడతాయి.
12. KYC డాక్యుమెంట్లు అనగా 1) పాన్ కార్డ్ 2) ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్ 3) ప్రస్తుత చిరునామా రుజువు 4) చెల్లుబాటులో గల ఇ-మెయిల్ ID, 5) సంప్రదించాల్సిన నంబర్లు (మొబైల్/ల్యాండ్‌లైన్) వగైరా వంటి వాటి కాపీలు అన్ని బిడ్ ఫారాలకు జతపరచవలసి ఉంటుంది. సదరు డాక్యుమెంట్ల స్కాన్ కాపీలు పైన తెలిపిన ఇమెయిల్ IDకు దాఖలు చేయవలసి ఉంటుంది.అమ్మకం ప్రకటనతోపాటు వివరించబడిన ఆస్తికి ఎదురుగా తెలిపిన విధంగా బయానా (EMD) భీమవరం వద్ద చెల్లింపయ్యేలా కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.
13. కాగోరు బిడ్డర్లు బ్యాంక్‌కు ఆమోదయోగ్యమైన నమూనాలో ప్రతి ఆస్తికి విడిగా బయానాను బ్యాంకుకు చెల్లింపు రుజువును దాఖలు చేయాలి.
14. బిడ్డర్లు చెల్లుబాటులో గల ఇ-మెయిల్ ఐడిని కలిగి ఉండాలి మరియు అదే విధంగా సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ నుండి సంబంధిత సమాచారము ఇ-మెయిల్ ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
15. కాగోరు బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ఆన్‌లైన్‌లో/స్వయంగా శిక్షణ పొందుటకు పైన తెలిపిన వివరాలపై సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును.
16. అయితే, ఏదేని సాంకేతిక తప్పిదాలకు/విద్యుత్ అంతరాయాలకు అధీకృత అధికారి గానీ లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ గానీ లేదా సర్వీస్ ప్రొవైడర్ గానీ ఏ విధంగానూ బాధ్యత వహించరు.
17. విజయవంతం కాని బిడ్డర్ల బయానా ఇ-వేలం ప్రొసీడింగ్స్ ముగింపు తేది నుండి 7 వని రోజుల్లోగా తిరిగి ఇవ్వబడుతుంది.
18. అమ్మకం బ్యాంక్ నిర్ధారణకు లోబడియుంటుంది. ఇ-వేలం కొరకు కేటాయించబడిన తేది మరియు సమయమునకు ముందుగా రుణగ్రహీతలు /హామీదారు(లు) పూర్తి బకాయి మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించినచో, ఎటువంటి అమ్మకం నిర్వహించబడదు.
19. AOకు తెలిసిన ఉత్తమ సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు పైన తెలిపిన ఆస్తులపై ప్రస్తుతం ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయినప్పటికీ కాగోరు బిడ్డరుదారులు **టైటిల్/తాకట్టు రుణభారాలకు సంబంధించి వారు సొంతంగా తగు శ్రద్ధ వహించి మరియు సొంత విచారణలకు చేసుకొనవలసిందిగా కోరబడుతున్నారు.** పైన తెలిపిన తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి మరియు ఎవరికైనా ఏవేని ఇతర బకాయిలు మరియు ఏదేని చార్జ్, ధారణాధికారం, తాకట్టు రుణభారాలు, కొరకు AO ఎటువంటి బాధ్యత వహించరు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన మరియు తెలియని ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో ఆస్తులు విక్రయించబడతాయి.
20. ఎటువంటి కారణాలు తెలియజేయకుండా ఏదేని బిడ్డరును/బిడ్డర్లను తిరస్కరించుటకు లేదా ఇ-వేలాన్ని కూడా రద్దు చేయుటకు ఏవో హక్కును కలిగియున్నారు.
21. అమ్మకం నియమాల అమలుకు, కొనుగోలుదారు పేరున AO 'అమ్మకం సర్టిఫికెట్'ను జారీ చేస్తారు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, కన్వేయన్స్, VAT, TDS,GST వగైరాకు సంబంధించిన అన్ని ఖర్చులను కొనుగోలుదారులే భరించాలి.
22. SARFAESI చట్టం/రూల్స్, 2002 లో నిర్దేశించబడిన నిబంధనలు మరియు పైన తెలిపిన నియమాల ప్రకారం అమ్మకం ఉంటుంది.
23. **వేలం కొనుగోలుదారు, TDS డిపాజిట్ చేసిన తర్వాత మాత్రమే తనఖాదారుల పేరుమీద 1% TDS చెల్లించాలి, TDS చెల్లింపు మరియు నిర్ధారణకు రుజువుగా ఫామ్ నం.16A ను సమర్పించాలి. అప్పుడు మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీచేయబడుతుంది.**
24. ఆస్తుల తనిఖీతో కలుపుకుని వేలం పై ఏదేని తదుపరి సమాచారం కొరకు కాగోరు బిడ్డర్లు శ్రీ ఎం. వెంకటేశ్వర్లును ఫోన్ : **9642006111** లేదా శ్రీ కె. రవికుమార్ ఫోన్ నం. **08886056611**ను **ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.** మధ్యన అన్ని పని రోజుల్లో సంప్రదించవచ్చును.

తేది: 06.04.2023, ప్రదేశం : భీమవరం సం/- (అధీకృత అధికారి), కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.